
తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 81 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 26 -10-2024 వెల: 5/రూ -

# పటేల్ తరహాలో గాంధీ విగ్రహం!

- గాంధీ ఐడియాలజీ కేంద్రంగా రూపకల్పన
- మూసీ పునరుజ్జీవం, తెలంగాణ అభివృద్ధికి
- బీఆర్ఎస్, బీజేపీలు అడ్డు తగులుతున్నాయ్
- గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నామనే..!
- ప్రజల ఆలోచనను పట్టించుకోకుంటే
- ఆ రెండు పార్టీలకు ప్రతిపక్ష హోదా దక్కదు
- భావోద్వేగ రాజకీయాలు తప్ప..
- ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో రేవంత్



2లో

హైదరాబాద్: హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గుజరాత్‌లోని సర్ధార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం తరహాలోనే బాపూఘాట్‌లోనూ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు. శుక్రవారం ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సీఎం మాట్లాడారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు.



# పేదల ఇళ్లు కూల్చితే రణరంగమే....

## బీజేపీ మహాధర్నాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

- వాళ్లు తిరగబడితే ఏ పోలీసులూ అడ్డుకోలేరు
- కూల్చివేత నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు
- మూసీ ప్రాంత ప్రజల ఇళ్లల్లో ఉండేందుకు మేం సిద్ధం
- కిషన్‌రెడ్డి, బండి, ఈటలకు గోడు వెళ్లబోసుకుంటున్న మూసీ బాధితురాలు


2లో

# ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

## తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు

## గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు

## తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు



విశాఖపట్టణం: వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీరం దాటింది. ఒడిశాలోని బిత్తర్‌కనిక జాతీయ పార్క్, ధమ్రా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ పక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం ఉదయం వరకు ఇది కొనసాగి తుపాన్ బలహీనపడనుంది. తుపాను తీరం దాటే సమయంలో భద్రక్, కేంద్రపార జిల్లాల్లో గంటలకు 120 కి.మీ వేగంతో తీవ్రంగా గాలులు వీచాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలాయి. తుపాన్ ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విద్యా సంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించాలని అధికారులు రెండు రాష్ట్రాలకు సూచించారు.

- మిగతా 2వ పేజీలో


# కేసులకు భయపడం.. ఏం చేస్తారో చేస్కోండి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- వచ్చేది మేమే.. వందరెట్లు వడ్డీతో బదులు తీర్చుకుంటాం
- సిరిసిల్లలో ఈఆర్సీ విచారణకు హాజరు విద్యుత్ చార్జీల పెంపును అడ్డుకుంటామని స్పష్టీకరణ

సిరిసిల్ల: 'మహా అయితే.. ఏం చేస్తారు.. ఏవో తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపుతారు.. ఏం కేసులు పెడుతారో పెట్టుకోండి. ప్రజల కోసం జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇంతకు వందరెట్లు వడ్డీతో సహా బదులు తీర్చుకుంటాం. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. వచ్చేది మేమే..

2లో






# 28 నుంచి పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు

## ఆలస్య రుసుంతో నవంబర్ 30 వరకు గడువు

అమరావతి: వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లింపు షెడ్యూల్ విడుదలైంది.

2లో



9లో

# ఉక్రెయిన్, పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు కృషి చేస్తాం

- ఉక్రెయిన్, పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు కృషి చేస్తాం
- యుద్ధాలతో సమస్యలు పరిష్కారం కావు
- జర్మనీ చాన్సలర్ ఒలాఫ్‌తోభేటీలో మోదీ

2లో

# తవ్వకం ప్రైవేటు ఏజెన్సీలకు..

- ఇసుక సరఫరా, నిర్వహణ కూడా వాటికే
- రీచ్‌లు లేని ప్రాంతాల్లో ప్రైవేటు లైసెన్స్‌లు
- ఉచిత ఇసుకకు ఢోకా లేదు
- సీనరేజీ, ఫీజులు మిన హాయింపు
- స్థానికులకు ఇసుక కావాలంటే ముందుగా..
- ఆన్‌లైన్ లేదా సచివాలయాల్లో రిజిస్ట్రేషన్
- బ్లాక్‌మార్కెట్ చేసేవారిపై పీడీయాక్ట్ ప్రయోగం



# కొత్తగా 13 జిల్లా పట్టణాభివృద్ధి సంస్థలు

## ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

## ఇప్పటికే ఉన్న యూడీఏల పరిధి పెంపు

హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా 13 పట్టణాభివృద్ధి సంస్థలు (అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఏర్పాటు చేసింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)లకు తోడు వనపర్తి,

# కేసులకు భయపడం.. ఏం చేస్తారో చేస్కోండి

(మొదటి పేజీ తరువాయి)

నేనే.. 'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు అన్నారు. విద్యుత్ సంస్థల చార్జీల పెంపు ప్రతిపాదనలపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) శుక్రవారం నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలో రాజకీయ బాంబులు పేలతాయనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావించగా.. పైవిధంగా స్పందించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'ముందు ఆయనపై జరిగిన ఈడీ దాడులు, బీజేపీ వాళ్లతో రహస్య ఒప్పందాలు, సీఎం బామ్మర్దితో కాంట్రాక్టు ఒప్పందాలు ఇవన్నీ చూసుకోవాలి. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.4,500 కోట్ల వ్యవహారం చూసుకోవాలి. మాపై ఎన్ని కేసులు పెట్టినా భయపడం. చంద్రబాబునాయుడు వంటి వాళ్లతోనే కొట్లాడినం.ఈ చిట్టినాయుడు ఎంత..'అని అన్నారు. తానింకా బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదని, కాంగ్రెస్‌లో చేరలేదంటూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, మరి సీఎం రేవంత్‌రెడ్డితో ఎందుకు కండువా కప్పించుకున్నారని, బీఆర్ఎస్‌లో ఉంటూ కాంగ్రెస్‌తో కలవడమంటే రాజకీయంగా వ్యభిచారం చేసినట్టేనని అన్నారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వారంతా రాజకీయ వ్యభిచారులేనని వ్యాఖ్యానించారు. ఈఆర్సీ బహిరంగ విచారణ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో పైసా విద్యుత్ చార్జీలు కూడా పెంచకుండా నెలకు రూ.వెయ్యి కోట్లు భరిస్తూ పాలన అందించామని కేటీఆర్ చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కరెంట్ కోతలు, విద్యుత్ చార్జీల వాతలు పెడుతోందని విమర్శించారు. పెద్ద పరిశ్రమలను, కుటీర పరిశ్రమలను ఒకే గాటన కట్టి, కుటీర పరిశ్రమకు రాయితీలను ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారని చెప్పారు. అదానీతో సమానంగా సూక్ష్మ, చిన్న, కుటీర పరిశ్రమల యజమానులు ఎలా విద్యుత్ చార్జీలు చెల్లిస్తారని ప్రశ్నించారు.విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదనలను తిరస్కరిస్తున్నామని, డిస్కంలపై రూ.18,000 కోట్ల ఆర్థిక భారాన్ని మోపే ప్రయత్నాలను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సూక్ష్మ, చిన్నతరహా, కుటీర పరిశ్రమలకు గ్రీన్‌చానల్ ఏర్పాటు చేసి సబ్సిడీ టారిఫ్‌తో విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. నేతన్నల సంక్షేమం కోసం 10 హెచ్‌పీల వరకు ఉన్న 50 శాతం విద్యుత్ రాయితీని 30 హెచ్‌పీల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. బహిరంగ విచారణలో ఈఆర్సీ చైర్మన్ టి.శ్రీరంగారావు, సభ్యులు మహావీర్‌రాజు, కృష్ణయ్య, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, 'సెస్'చైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్, పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు కృషి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, అక్టోబరు 25: ఉక్రెయిన్, పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఈ ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. భారత్- జర్మనీ 7వ 'ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ (ఐజీసీ)' చర్చల్లో భాగంగా మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన జర్మన్ చాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్‌తో శుక్రవారం మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉక్రెయిన్, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది. యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదు" అని చెప్పారు.ప్రపంచవ్యాప్తం గా ఉద్రిక్తతలు, విభేదాలు ముసురుకున్నప్పటికీ భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదన్నారు. రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాల పరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా'ను మోదీ స్వాగతించారు.ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 18వ ఆసియా-పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్-2024 సదస్సులో మోదీ మాట్లాడుతూ.. ఓ వైపు సీఈవో ఫోరం సమావేశం జరుగుతుండగా, మరోవైపు ఇరుదేశాల నౌకాదళాలు సంయుక్త విన్యాసాలు చేస్తున్నాయని చెప్పారు. జర్మనీ, భారత్ దేశాల మధ్య ఉన్న స్నేహ బంధం అన్ని రంగాల్లోనూ మరింత బలోపే తం అవుతోందని తెలిపారు. భారతీయ నిపుణులకు ఏటా ఇచ్చే వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలన్న జర్మనీ నిర్ణయంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది జర్మనీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్న విశ్వాసం తనకుందన్నారు. భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఈ ఏడాదితో 25 ఏళ్లు పూర్తవుతాయని.. మరో 25 ఏళ్లలో ఇది మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందని పేర్కొన్నారు.

### 28 నుంచి పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు

2024-25లో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 28 నుంచి వచ్చేనెల 11 వరకు ఫీజు చెల్లించాలని ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్ నామినల్ రోల్స్‌ను సైతం ఈ తేదీల్లోనే సమర్పించాలని సూచించారు. రూ.50 ఆలస్య రుసుంతో నవంబర్ 18 వరకు, రూ.200 ఆలస్య రుసుంతో 25 వరకు, రూ.500 లేట్ ఫీజుతో నవంబర్ 30 వరకు చెల్లించవచ్చని తెలిపారు.

### కొత్తగా 13 జిల్లా పట్టణాభివృద్ధి సంస్థలు

సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, నిర్మల్, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, మహబూబాబాద్, కొత్తగూడెం, కామారెడ్డి, కాగజ్‌నగర్, జోగుళాంబ గద్వాల, ఆదిలాబాద్ జిల్లాల పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రోడ్ నెట్‌వర్క్, తాగునీరు, ఉపాధి అవకాశాలు, శాటిలైట్ టౌన్‌షిప్‌ల అభివృద్ధి తదితర మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలు, గ్రామాలను ఈ యూడీఏల పరిధిలోకి తీసుకువచ్చారు. వీటితోపాటు కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, నిజామాబాద్, స్తంభాద్రి (ఖమ్మం), మహబూబ్‌నగర్, వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిని పెంచారు.

# పటేల్ తరహాలో గాంధీ విగ్రహం!

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్‌లో బీజేపీ వాళ్లు సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చు కానీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మాత్రం ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.తాము గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నందునే తెలంగాణను, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయనివ్వకుండా అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. అయినా.. గాంధీ వారసులుగా తాము బాపూఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. ఇక దక్షిణాది రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రేవంత్ ఆరోపించారు. ఈ రాష్ట్రాలకు ప్రధాని మోదీ అందించిన సహకారం చాలా తక్కువ అని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే.. దక్షిణాది రాష్ట్రాల నుంచే పన్నులు ఎక్కువగా చెల్లిస్తున్నామని, అయినా వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువగా ఉంటోందన్నారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పంపించే ప్రతి రూపాయిలో కేవలం 40 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరప్రదేశ్ నుంచి మాత్రం కేంద్రానికి రూపాయి వెళ్తే.. రూ.7 వస్తున్నాయని, బిహార్‌కు రూ.6వెనక్కి వస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా.. నిధుల విషయంలో మాత్రం వివక్షే ఎదురవుతోందని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఉత్తర భారతదేశానికి చెందిన వ్యక్తి కావడమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణమన్నారు. గతంలో ఉత్తరాది నుంచి ఎవరైనా ప్రధాని అయితే.. దక్షిణాదికి చెందిన వ్యక్తిని రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందని తెలిపారు. మోదీ వచ్చాక ఈ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని ఆరోపించారు. మూడు సార్లు అధికారం చేపట్టి.. దేశ ప్రజల కోసం ఏ సంస్కరణలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. పార్టీలను విడగొట్టి,, ప్రభుత్వాలను పడగొట్టేందుకు పనిచేయడం తప్ప.. ప్రధానిగా ప్రజలకు మోదీ పార్టీ చేసిందేమీలేదని ఆరోపించారు. భావోద్వేగ రాజకీయాలతో ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపించిన గత సీఎం కేసీఆర్.. పదిసార్లు కూడా సెక్రటేరియట్‌కు రాలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. "కేసీఆర్ తనకు తానే స్వాతంత్ర్య సమరయోధుడినని చెప్పుకొంటారు. ఫాంహౌసలో పడుకొంటారు. పదేళ్లలో ఒక్కసారి కూడా సచివాలయానికి రాలేదు. గత పది నెలల్లో ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాలేదు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ఎందుకు రావట్లేదు? తానొక జమీందార్‌గా, ప్రజలందరూ గులాములుగా కేసీఆర్ భావిస్తుంటారు. అందుకే బయటకు రావడంలేదు"




అని రేవంత్ అన్నారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగురోడ్డు, రేడార్ స్టేషన్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతిని సాధించి గుజరాత్‌కు పోటీ ఇస్తుందనే విషయం తెలిసే తమ ప్రయత్నాలను ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయని రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ వ్యతిరేకించిన మరుసటి రోజే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాలను తప్పుబడతారని అన్నారు. అయినా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తే తప్పేంటని ప్రశ్నించారు.

దేశంలోనే అత్యుత్తమంగా ఉండేలా రాష్ట్ర క్రీడా పాలసీని రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తుది ముసాయిదాను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం క్రీడాకారులు, నిపుణులతో సంప్రదించడంతోపాటు విస్తృతంగా అధ్యయనం చేయాలన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ బిల్లును సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని సూచించారు. క్రీడా పాలసీపై శుక్రవారం తన నివాసంలో అ?ధికారులతో సీఎం సమీక్షించారు. మరో పది రోజుల్లోనే క్రీడా పాలసీకి సంబంధించిన గవర్నింగ్ బాడీని ఖరారు చేయాలన్నారు.ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ, స్పోర్ట్స్ అ?థారిటీ ఆఫ్ తెలంగాణకు సంబంధించిన పలు అంశాలను అధికారులు వివరించగా.. సీఎం పలు మార్పుచేర్పులను సూచించారు. దక్షిణకొరియా క్రీడా వర్సిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ వర్సిటీ విధానాలపై అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంబంధించిన క్యాలెండర్‌ను తయారుచేయాలని, రెండేళ్లలో నేషనల్‌గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా ఒలింపిక్ అసోసియేషన్‌ను సంప్రదించాలని అన్నారు.

# తవ్వకం ప్రైవేటు ఏజెన్సీలకు..

అమరావతి: ఇసుక విషయంలో ఊహించినదే జరుగుతోంది. ఇసుక రీచ్‌ల నిర్వహణ, తవ్వకాలు, స్టాక్‌యార్డ్‌ల నిర్వహణ , సరఫరా వంటి కీలక బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని సర్కారు నిర్ణయించింది. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ పర్యవేక్షణ మాత్రమే చేయాలనుకుంటోంది. ఉచిత ఇసుక నిర్వహణ, ధరల నిర్ణయం, నిఘా, నియంత్రణ వంటి అంశాలను జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎసీ) ద్వారా ప్రభుత్వం చూసుకోనుంది. స్టాక్‌యార్డ్‌ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకెళ్లేవారి నుంచి గనుల శాఖ వసూలు చేసే సీనరేజీ, డీఎంఎఫ్, మెరిట్ ఫీజులను ఇకపై వసూలు చేయదు. ఉచిత ఇసుక వినియోగదారులకు ఈ మూడు ఫీజులను మినహాయింపునిచ్చారు. ఈ కీలకమైన మార్పులతో ప్రభుత్వం సవరించిన ఉచిత ఇసుక పాలసీని శుక్రవారం ప్రకటించింది. ఈ మేరకు గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా శుక్రవారం ఉత్తర్వులు (జీఓ-66) జారీ చేశారు. ముఖ్యాంశాలు.. ఉచిత ఇసుక వినియోగదారులపై ఖర్చుభారం తగ్గించేందుకు చట్టబద్ధమైన సీనరేజీ ఫీజు, డీఎమ్ఎఫ్ (జిల్లా ఖనిజ నిధి), మెరిట్ పేరిట ఫీజుల వసూళ్లను మినహాయించారు. దీనివల్ల టన్నుకు కనీసం 88 రూపాయల మేర తగ్గనుంది. 20 టన్నుల లారీకి సీనరేజీ ఫీజు కింద 1760 రూపాయలు తగ్గనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని రీచ్‌లు, నదీ తీర ప్రాంతాల నుంచి వ్యక్తిగత, సామాజిక అవసరాలకోసం ట్రాక్టర్, ఎద్దుల బండిపై తీసుకెళ్లే ఇసుకను ఆ గ్రామం పరిధిలోనే వినియోగించాలి. ఇతర గ్రామాలు, ప్రాంతాలకు తరలించకూడదు. ఇలా గ్రామం పరిధిలో ఇసుక తీసుకెళ్లాలనుకుంటే ముందుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్టర్ చేసుకోవాలి. లేదంటే గనుల శాఖ ఏర్పాటుచేసిన ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. స్థానికేతరులు, సుదూర ప్రాంతాల వారు తమకు సంబంధం లేని గ్రామం నుంచి ఇసుకను తీసుకెళ్లడానికి వీల్లేదు.రీచ్‌లు అందుబాటులో లేనివారు, గ్రామీణేతరులు విధిగా ప్రభుత్వం నిర్దేశించిన స్టాక్‌పాయింట్ల నుంచే ఉచిత ఇసుక తీసుకెళ్లాలి. ఇందుకోసం ముందుగా ఆన్‌లైన్ లో లేదా నిర్దేశిత స్టాక్‌పాయింట్లో బుకింగ్ చేసుకోవాలి. వ్యక్తిగత అవసరాలతోపాటు, భారీగా అవసరం ఉన్నవారు ఈ విధానాన్ని పాటించాల్సి ఉంటుంది. సొంత వాహనాల్లో ఇసుక తీసుకెళ్లేవారు విధిగా స్టాక్ యార్డ్ నుంచి ఈ-ట్రాన్సిట్, పర్మిట్‌లు పొందాలి. ఇసుక రవాణా వాహనాలకు జీపీఎస్ పరికరం తప్పనిసరి.

# పేదల ఇళ్లు కూల్చితే రణరంగమే...

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్/కవాడిగూడ: 'మూసీలో పేదల ఇళ్లు కూల్చితే తెలంగాణ రణరంగంగా మారుతుంది. పేదలు ఆక్రోశంతో తిరగబడితే ఏ పోలీసులూ అడ్డుకోలేరు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేదల ఇళ్ల కూల్చివేతల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. మేం కూడా కూల్చివేతలను అడుగడుగునా అడ్డుకుంటాం. సీఎం రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్‌ను మేం స్వీకరిస్తున్నాం. మూసీ పరీవాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లల్లో ఉండేందుకు మేం సిద్ధం..'అని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద మూసీ, హైడ్రా కూల్చివేతలకు నిరసనగా 'చేయి చేసిన కీడు...మూసీ బాధితులకు బీజేపీ తోడు'పేరిట నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. 'మూసీ ప్రక్షాళనకు, సుందరీకరణకు మేం వ్యతిరేకం కాదు. అయితే పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా మూసీ సుందరీకరణ చేయాలి. మూసీకి రెండువైపులా రిటైనింగ్‌వాల్ నిర్మించాక సుందరీకరణ చేపట్టాలి. అప్పుడు బీజేపీ కార్యకర్తలు కరసేవ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు. అలాకాకుండా పేదల ఇళ్లు కూల్చాలనుకుంటే మాత్రం ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటాం. మూసీ పరీవాహక ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి, వివరాలు సేకరించి రానున్న రోజుల్లో పేదల పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.అనేక ఏళ్ల నుంచి ఉంటున్న ఇళ్లను ఎలా కూలుస్తారు ? మూసీ పరీవాహక ప్రాంతం చరిత్ర రేవంత్‌రెడ్డికి తెలుసా? మూసీలో అనేక ప్రాంతాల డ్రైనేజీ నీరు కలుస్తోంది. దాన్ని మళ్లించకుండా, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (ఎస్టీపీలు) నిర్మించకుండా మూసీ ప్రక్షాళన చేయలేరు..'అని కిషన్‌రెడ్డి చెప్పారు. ముందుగా హైదరాబాద్‌లోని అనేకచోట్ల భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాక మూసీ సుందరీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో అనేక హామీలిచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, తమ మోసపూరిత వైఖరి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చుతామంటోందని ధ్వజమెత్తారు. 'మూసీ పునరుజ్జీవం అతి పెద్ద స్కామ్. మూసీ దుస్థితికి ప్రధాన కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లే. లండన్, సియోల్ కాదు.. మూసీ బాధితుల వద్దకు వెళ్లే దమ్ము సీఎంకు, మంత్రులకు ఉందా? మీ అల్లుడి (వాద్రా) కోసం మూసీ దోపిడీకి ప్లాన్ చేస్తారా? మూసీ బాధితులకు మేం అండగా ఉంటాం..'అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే మూసీ ప్రాజెక్టుకు లక్షన్నరకోట్లు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూసీ ప్రక్షాళనకు, ఇళ్ల కూల్చివేతలకు సంబంధం ఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. సీఎం రేవంత్ తమతోపాటు మూసీ పర్యటనకు రావాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళనకు ప్రజల్లో ఒక్కరు ఒప్పుకున్నా తాము వెనక్కి తగ్గుతామని సవాల్ చేశారు. మీ కమీషన్ల కోసం సామాన్య ప్రజలను రోడ్డున పడేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు సమన్వయకర్తగా నిర్వహించిన ఈ ధర్నాలో ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్, పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, ధన్‌పాల్ సూర్యనారాయణ, రామారావు పటేల్, పలువురు పార్టీ నేతలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)

కోల్‌కతా, భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్‌ను గురువారం సాయంత్రం శుక్రవారం 9 గంటల వరకు మూసి ఉంచనున్నారు. రెండు రాష్టాల్లో్ మొత్తం 400 రైళ్లను రద్దు చేశారు. అధికారులు తుపాను ప్రభావితమయ్యే ప్రాంతాలను నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పక్రియ చేపట్టారు. తీవ్ర తుఫాన్ దానా .. శుక్రవారం తెల్లవారు జామున పూరి సమీపంలోని ధమ్రా-హబలి ఖాతి మధ్య ప్రాంతంలో తీరాన్ని దాటింది. దీంతో ఈ ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు వంద నుంచి నూట ఇరవై కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాళ్లు తీరం దాటి సమయంలో వీస్తున్నాయి. ఇప్పుడు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుంది... ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర ఒరిస్సా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఉత్తరకొస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కూడా అక్కడక్కడ వర్షాలు పడడానికి ఆస్కారం ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ.. హబాలి ఖాతి నేచర్ క్యాంప్, ధమ్రాకు సమీపంలో తుపాన్ 'దానా' తీరం దాటిందని, రాత్రి 1:30 గంటల నుంచి శుక్రవారం తెల్లవారు జాము 3:30 గంటల మధ్య తీరం దాటిందన్నారు. ల్యాండ్‌ఫాల్ పక్రియ మరో 2-3 గంటల పాటు కొనసాగుతుందని, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మధ్యాహ్నం నుంచి క్రమంగా బలహీన పడుతుందని, ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. మరోవైపు దానా తుపానుతో రాష్ట్రానికి ముప్పు తప్పింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం పశ్చిమ వాయవ్యంగా పయనించి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడింది.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం





ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుతో కలిసి రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**నిడమర్రు, అక్టోబరు 25 (డైలీ రిపోర్ట్ ):** సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యపడుతుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం పరిధిలోని నిడమర్రు మండలం చిన్న నింద్రకొలను నుంచి తోకలపల్లి గ్రామం వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ: ఒక కోటి వ్యయంతో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులకు ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారధ్యంలోని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమరావతి, పోలవరం, ఇతరత్రా అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.

## నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు

**పిఠాపురం, అక్టోబర్ 25 (డైలీ రిపోర్ట్) :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం కుతుకుమిల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయం నందు దసరా సందర్భంగా నవరాత్రులు నిర్వహణ అనంతరం ఆలయకమిటి వారు ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమానికి ఆంజనేయస్వామి ఆలయం కమిటి వారి ఆహ్వానం మేరకు పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు & జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు । శుక్రవారంనాడు ఉదయం కుతుకుమిల్లి గ్రామం నందు గల ఆంజనేయస్వామి ఆలయంనకు వెళ్ళి ముందుగా ఆంజనేయస్వామి వారిని ఆలయ పెద్దల సమక్షంలో దర్శించుకొని, అనంతరం జరిగి అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ప్రసాదంను స్వీకరించారు. అనంతరం అన్నసంతర్పణ నిమిత్తం రూ:2వేలను తమ వంతు విరాళంగా ఆలయ కమిటి పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటి మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, జ్యోతుల సీతరాంబాబు, ఆలయ కమిటి పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## న్యాల్కల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కుక్కల అరుస్తున్న విద్యార్థినిలు







**సంగారెడ్డి/జహీరాబాద్ అక్టోబర్ 25 (డైలీ రిపోర్ట్ ):** సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 15 మంది విద్యార్థులు కుక్కల్లా అరుస్తూ తీవ్ర అనారోగ్యాల గురయ్యారు. శుక్రవారం చికిత్స కోసం జహీరాబాద్ ఏరియా దవాఖానకు తీసుకురాగా విద్యార్థులు కుక్కల్లా అరుస్తూ ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గత రెండు మూడు రోజులుగా తీవ్ర అనారోగ్యాల గురై కుక్కల అరవడం చేస్తున్నారని తోటి విద్యార్థులను తెలిపారు. విద్యార్థులను అనారోగ్యాల గురికావడంతో కేజీబీవీ పాఠశాల సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకపోగా అక్కడ చికిత్సలు చేశారు. పరిస్థితి విషమించడంతో 11 మంది విద్యార్థినిలను జహీరాబాద్ ఏరియా దావకానకు తీసుకురావడం జరిగింది. తీవ్రంగా తగ్గడంతో పాటు కుక్కల అరవడం చేయడంతో విద్యార్థిని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలు సరైన ఆహారం, నీరు సరఫరా చేయకపోవడంతోని విద్యార్థులు గురికావడం జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు తగు విచారణ చేసి విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతున్నారు.

## ఈ చిట్టి నాయుడు మాటలకు భయపడేదే లేదు :మంత్రి కేటీఆర్



**రాజన్న జిల్లా: (డైలీ రిపోర్ట్) అక్టోబర్:25:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు పర్యటించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ కార్యకర్తలపై కీలక వ్యాఖ్య లు చేశారు. జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులే ఒకరి నొకరు చంపుకుంటు న్నారని, సంచలన వ్యాఖ్య లు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఉచిత విద్యుత్తు పోగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. పేద,మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరిచేందుకు ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ, అంబానీలకు సిరిసిల్ల నేతన్న లకి ఒకే కేటగిరి ఎలా? అని ప్రశ్నించారు. దేశంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చాం.. పైసా పెంచలేదని గుర్తు చేశారు. ఇప్పుడు కరెంట్ కోతలు, విద్యుత్ చార్జీల భారంగా మారాయన్నారు. గత పదేళ్లుగా ఆత్మహత్యలు లేవు, కానీ 10 నెల్లలో 10 మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బుర్ర, బుద్ధి మార్చుకోవాలని కేటీఆర్ సూచించారు. దీపావళి ముందే బాంబులు పేలుతాయని అని పొంగులేటి కామెంట్స్ పై అయన పై జరిగిన ఈడి రైడ్స్ గురించి చెప్తాడు కావచ్చని తెలిపారు. ఏం చేస్తారో చేసుకోండి.. ఏం పిక్కుకుంటారో పిక్కు కోండని సంచలన వ్యాఖ్యలు చేశారు. గీ చిట్టి నాయుడు ఏం చేస్తాడు హౌల గాళ్ళకి భయపడుతానా అని కీలక వ్యాఖ్యలు చేశారు. చిల్లర కేసు పెట్టీ జైలుకి పంపిస్తారు కావచ్చు అంతే.. అని అన్నారు. ఒర్జినల్ బాంబులకి భయపడలేదు.. గీ సుతిల్ బాంబులకు భయపడనని కేటీఆర్ అన్నారు. జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్ పై కేటీఆర్ ఫైర్ అయ్యారు. జగిత్యాల ఎంఎల్ఏ రాజకీయ వ్యబిచారి, పార్టీ మారిన 10 మంది రాజకీయ వ్యబిచారీలు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులే కాంగ్రెస్ నాయకులే చంపుకుంటు న్నారని తెలిపారు. మోడీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని కేటీఆర్ అన్నారు..



## ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి

**జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న**

మహబూబాబాద్,అక్టోబర్ 25(డైలీ రిపోర్ట్): మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలంలోని పలు గ్రామాల్లో రైతుల వరి పొలాల వద్దకు వెళ్లి వారిని కలిసి, పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందాలని విజ్ఞప్తి జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్నచేశారు. పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టి రైతులు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్, డిమాండ్ ఉన్న ఉద్యాన పంటలు సాగు చేయాలని తెలిపారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రవి, వేముల రామిరెడ్డి, రవి, రేక యాకన్న, వెంకటేష్, వెంకన్న, బానోతు పంతులు, నరేష్, ఉద్యాన అధికారి AJ శాంతి ప్రియదర్శిని, టి. జి. ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జి రాములు, ఫీల్డ్ అధికారులు మమత, వెంకట్, అనిల్ మరియు బిందు సేద్య ప్రతినిదులు అశోక్, ప్రసాద్ బాబు మొదలైన వారు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**నర్సాపూర్ అక్టోబర్ 24(డైలీ రిపోర్ట్):** నర్సాపూర్ నియోజకవర్గం నర్సాపూర్ మండలం మంతూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెంకటేష్ మండలపార్టీ అధ్యక్షులు భోగ శేకర్, పీ.బిక్షపతి, నగేష్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేయాలి

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కలిసి విన్నవించిన పిఆర్టియు నాయకులు



**సంగారెడ్డి, అక్టోబర్ 25 (డైలీ రిపోర్ట్):** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను పి ఆర్ టి యు నాయకులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన టిఆర్టియు నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. సంగారెడ్డి పట్టణంలో పి ఆర్ టి యు భవన నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని కోరారు. సంగారెడ్డి పట్టణంలోని సైన్స్ సెంటర్ పక్కన ప్రభుత్వం నాలుగు గంటల స్థలం కేటాయించింది అన్నారు. నిధులు మంజూరు చేసి భూమి పూజ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి





కేటీఆర్ ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి, క్షమాపణలు కోరాలి

ఆదిలాబాద్ ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు గుర్తుకు కర్రు కాల్చి వాత పెడతారు చూసుకోండి

పదేళ్లలో అమలు కానివి 10 నెలల్లో అమలు చేస్తున్నాం

ఆర్థిక పరిస్థితి మెరుగు పడగానే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కృషి చేస్తాం

బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోసం, మీడియాలో చర్చ కోసం ముఖ్యమంత్రి పై కేటీఆర్ ఆరోపణలు

సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని వెనక్కి తిరిగి చూసుకోవాలి

కేటీఆర్ కి ఆదిలాబాద్ కాంగ్రెస్ జిల్లా కమిటీ సూచన

నియోజకవర్గంలో పదేళ్ల పాలనకు, 10 నెలల పాలన, అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం

బోథ్ నియోజకవర్గ కేంద్రంలో కేటీఆర్ శవయాత్ర

ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పైన, రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా పాలన పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శవయాత్రను బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించికాంగ్రెస్ శ్రేణులు కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి లు మాట్లాడుతూ పది సంవత్సరాలలో ప్రజా అవసరాలను తీర్చకుండా, బీఆర్ఎస్ పార్టీ నాయకుల జేబులు నింపడానికి పనిచేసే, రైతులను రుణఊబిలోకి నెట్టేసి, విద్యార్థి నిరుద్యోగుల జీవితాన్ని పేపర్ లీకులతో నిర్దాక్షిణ్యంగా నాడి రోడ్డుపై ఉంచి ఆదిలాబాద్ సభలో కేటీఆర్ మాట్లాడిన మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని, ఉమ్మడి ఆదిలాబాద్ లోని లక్షెట్టిపేట, కోయపోచమ్మగూడలో అమాయక ఆదివాసీ మహిళలను జైల్లో పెట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ప్రభుత్వానికే చెల్లుతుందని, ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు యూనివర్సిటీ ఇవ్వకుండా, అదిలాబాద్ జిల్లా వరప్రదాయని కూప్టీ ప్రాజెక్టు కట్టకుండా రైతులను నిర్లక్ష్యం చేసి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా మూరీకి కూపాలలో ఉంచి, ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిని అడ్డుకున్న కేటీఆర్ ఇవ్వాళ ఈ జిల్లా గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.అసెంబ్లీలో సీనియర్ నాయకుడిగా ఉండి సభ నాయకుడిని అమర్యాదగా మాట్లాడుతూ, వ్యక్తిగతంగా కించపరిస్తే రేవంత్ రెడ్డి ఏమీ కాదని ఆకాశం వైపు చూసి ఉమ్మినట్టే కేటీఆర్ కు అనుభూతి ఎదురవుతుందని నిజాలు తెలుసుకోవాలని సూచించారు, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి హామీల అమలుకు సమయం ఉన్న ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అవాకులు చివాకులు పేలినంత మాత్రాన ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని గుర్తుంచుకోవాలని ఆదిలాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న జోగు రామన్న , ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ 10 సంవత్సరాల నిర్లక్ష్యాన్ని ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని, మీరు మీ పార్టీ చేసిన అభివృద్ధి కనబడుతుందని, లేదా ఈ పది నెలల్లో మేము చేసిన అభివృద్ధిని నిరూపిస్తామని బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, పిఏసిఎస్ పాలకవర్గ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఏసీబీకి చిక్కిన అవినీతి చేపలు

## రెడ్ హ్యాండెడ్ గా దొరికిన

## మున్సిపల్ ఏఈ, వర్క్ ఇన్ స్పెక్టర్‌లు



**ఘటకేసర్, అక్టోబర్ 25(డైలీ రిపోర్ట్):** వినాయక నిమిజ్జనం సందర్భంగా క్రేన్ లు ఏర్పాటు చేసిన కంట్రాక్టర్ కు బిల్లులు మంజూరు చేసేందుకు రూ.80 వేలు లంచం తీసుకుంటు ఘట్ కేసర్ మున్సిపల్ ఏఈ రాజశేఖర్, వర్క్ ఇన్ స్పెక్టర్ సన్నీ లను ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ రంగారెడ్డి యూనిట్ డీఎస్పీ అనంద్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఘట్ కేసర్ మున్సిపల్ కాంట్రాక్టర్ శివరాత్రి కుమార్ వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా టెండర్ లో పాల్గొని ఎదులాబాద్ లక్ష్మీ నారాయణ చెరువు వద్ద 3 క్రేన్ లను లు ఏర్పాటు చేశాడు. అందుకు సంబందించిన రూ.10 లక్షల బిల్లులు రావలసి ఉండగా బోడుప్పల్ కార్పోరేషన్ ఏఈ మంగురావు రాజశేఖర్ ప్రస్తుతం ఘట్ కేసర్ మున్సిపల్ ఇంచార్జి ఏఈ గా భాధ్యతలు నిర్వహిస్తున్నాడు. అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ గా మేడే సున్నీలు పలు కారణాలు చెప్పు జాప్యం చేస్తున్నారు. బిల్లు మంజూరు కావాలంటే రూ.1.5 లక్షలు లంచం డిమాండ్ చేశారు. చేసేది లేక ఏసీబీ అధికారులను సంప్రదించాడు. వారి సూచనల మేరకు ఏఈ కి రూ.80 వేలు, వర్క్ ఇన్ స్పెక్టర్ కు రూ.30 వేలు యిచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. శుక్రవారం మద్యాహ్నం లంచం డబ్బులు యిచ్చేందుకు బోడుప్పల్ కార్పోరేషన్ కార్యాలయానికి వెళ్లగా ఆఫీసులో వద్దు ఇంటి వద్ద తీసుకుంటానని వెళ్లాడు. కాంట్రాక్టర్ కుమార్ ఏఈ రాజశేఖర్ కు అతని ఇంట్లో లంచం యిస్తుండగా ఏసీబీ రంగారెడ్డి యూనిట్ డీఎస్పీ అనంద్ కుమార్ సిబ్బందితో కలిసి రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని ఘట్ కేసర్ మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ మేడె సున్నీ కి ఫోన్ ఫే ద్వారా రూ.30 వేలు పంపటంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. తీసుకున్న లంచం డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఎవరెవరి పాత్ర ఉంది ఇంకేవరైనా ఉన్నారా అనే అంశంపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. లంచం తీసుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ అనంద్ కుమార్ తెలిపారు.

# ఘనంగా బొజ్జా లోవరాజు జన్మదిన వేడుకలు



పిఠాపురం, అక్టోబర్ 25 (డైలీ రిపోర్ట్) : పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకుడు బొజ్జా లోవరాజు (నానాజీ) 61వ జన్మదిన వేడుకలు పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనసేన నాయకుడు చెల్లుబోయిన సతీష్ మాట్లాడుతూ చిన్ననాటి నుండి ఆయన రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనే వారని, వృత్తి రీత్యా పోలీసు అధికారిగా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారన్నారు. ఇంకా 18 నెలలు సర్వీస్ వున్నా పవన్ కళ్యాణ్ పై వున్న అభిమానంతో ఉద్యోగానికి రాజీనామా చేసి పవన్ కళ్యాణ్ గెలుపుకై నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేశారన్నారు. ఇటువంటి వ్యక్తికి పార్టీలో ఉన్నత పదవి రావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తెం సుందర్, కోలా సాయి, ఆగంటి ప్రభాకర్, రావుల రమణా రావు, చెల్లుబోయిన నాగేశ్వరరావు, కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ మేళం రామకృష్ణ (ట్రైల్స్ బాబీ), పెదిరెడ్ల భీమేశ్వరరావు, కోలా దుర్గా దేవి, కుక్కల నాగమణి, పల్నాటి మధు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి: ఎంపీడీవో వెంకయ్య గౌడ్

**శంకర్‌పల్లి: అక్టోబర్ 25: (డైలీ రిపోర్ట్):** ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పారిశుధ్యం సైతం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, నిత్యం రోడ్లు శుభ్రం చేసేలా పిచ్చిమొక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ నీటికి సంబంధించిన పైప్ లైన్లకు లీకేజీలు ఉన్నచో సరి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క సుడిగాలి పర్యటన





**మహబూబాబాద్/కొత్తగూడ,అక్టోబర్ 25 (డైలీ రిపోర్ట్):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో అభివృద్ధి పనుల ఫౌండేషన్, పాఠశాలలలో కంప్యూటర్ల పంపిణీ, ఏకలవ్య మోడల్ స్కూల్ సందర్శన వివిధ సంక్షేమ పథకాలు ప్రారంభ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ(సీతక్క) పాల్గొన్నారు. మౌరిటేక్ వారి సౌజన్యంతో, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కంప్యూటర్లను పాఠశాలకు సీతక్క పోగుల్లపల్లి జెడ్ పి హెచ్ ఎస్ ఎదుళ్లపల్లి పాఠశాలలో ప్రారంభించారు. అనంతరం దుర్గారం రోడ్డు పౌండేషన్ ఫౌండేషన్

రామన్నగూడెం రోడ్డు ఫౌండేషన్, ముష్మి రోడ్డు ఫౌండేషన్, వేసి పనులను ప్రారంభించారు,ముష్మి తండా లో అధికారులు సంబంధిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు, ప్రజలకు క్షేత్రస్థాయిలో విద్యా, వైద్యం , శానిటేషన్ త్రాగునీరు విద్యుత్ సౌకర్యం, అంతర్గత రోడ్లు మరమ్మత్తులు, బ్రిడ్జిలు నిర్మాణం పనులు వెంటనే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ మధుసూదన్ రాజు, మండల ప్రత్యేక అధికారి సురేష్, అన్ని విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు వీరబోయిన రజిత

**ఉప్పల్/ అక్టోబర్ 25 (డైలీ రిపోర్ట్):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసరు..సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు వీరబోయిన రజిత .



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707